ఇంటింటికి కరపత్రాలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుపై మండలంలోని పలు గ్రామాలలో టిడిపి నాయకులు మంగళ వారం ఇంటింటికి తిరిగి కర పత్రాలు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు ఎరువా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ దోర్నాల మండలంలోని నల్లగుంట్ల, కొర్రపోలు, వై చర్లపల్లి, కొత్తూరు, యడవల్లి, గ్రామాల్లో కర పత్రాలు పంపిణీ చేశామని న్యాయం జైల్లో ఉంది...అన్యాయం యథేచ్ఛగా బయట తిరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బట్టు సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్‌లు రావిక్రింది సుబ్బరత్నం, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, నాగేల్ల సత్యనారాయణ, సోమెపల్లి శేఖర్, గుంటక సుబ్బారాయుడు, బూతు ఇంచార్జ్‌లు ఒంటేరు రాఘవ కొప్పుల చెంచిరెడ్డి,గూండరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఇంజివర్తి పాడులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వింజివర్తిపాడు గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి మంగళ వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ అందరూ బాగున్నారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకుంటూ అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ ఎం మురళీకృష్ణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ సూరవరపుపెద్ద వెంకటరెడ్డి నాగంపల్లి సర్పంచి తాతిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వెంకటరెడ్డ మాజీ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు సచివాలయం -1,2 పరిధిలో స్థానిక ఆరోగ్య ఉపకేంద్ర ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బివియన్ సాయికుమార్, తహసీల్దార్ దాసు, ఎంపిడివో మరియ దాసు, సర్పంచ్ ఓబులేసు, పంచాయతీ కార్య దర్శులు బాలు నాయక్, ఉమామహేశ్వరీ, వైద్యాధికారి రవి నాయక్ తదితరులు ప్రారంభించారు. చైల్డ్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ రోహిణి రెడ్డి, ఆర్థోపెడిస్ట్ డాక్టర్ వంశీ కృష్ణ, జనరల్ డాక్టర్లు నవాజ్, రవికుమార్ శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి మందులను అందజేశారు. దీర్ఘ కాలిక రోగులను ఉన్నత స్థాయి ఆస్పత్రులకు సిఫార్సు చేశారు. రోగుల డేటాను రిజిస్టర్ చేసి ప్రతి రోజు వారిని పర్యవేక్షణ చేస్తారని వైద్యులు చెప్పారు.అంతకు ముందు గారపెంట గిరిజన గూడెంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు శిబిరాల వద్ద నీడ, త్రాగునీరు ఏర్పాటు చేశారు. ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చూడాలనేది ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడివో మరియదాసు తెలిపారు. శిబిరంలో 250 మందికి పైగా రోగులు పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

మాదిగ పోరాట సమితి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో మంగళవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ సారధ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా కంభం ఎస్ఐ పులి రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలేం రాజ్ పుట్టిన రోజును ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల, అన్ని కులాల నాయకుల మధ్య ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పానుగంటి షాలేంరాజ్ మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి వెన్ను దన్నుగా వున్న అన్ని వర్గాల ప్రజలకు, రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతు భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కొనసాగాలని, కులకుతాలకు అతీతంగా సమస్యలపై పోరాటం సాగిస్తుందని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దూరంగా వుంటుందని న్యాయపరమైన అంశాలను ఎంఆర్‌పీఎస్ పాత్ర కీలకంగా వుండాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యాలయ ప్రారంభానికి మాజి జెడ్పిటిసి సయ్యద్.జాకీర్ హుస్సేన్, ఎంపిటిసిలు ఎస్ఎం డి.రఫీ, ప్రదీప్ ఆనంద్ మాజి మార్కెట్ యార్డ్ చైర్మెన్ నెనులిదిన్నె చెన్నారెడ్డి, సురేష్ నాయకులు, నేదరపల్లి జయరాజ్ మాదిగ, బి.రాజు, కాకర్ల మనోజ్, బోడిచెర్ల రమేష్, భరణి, జార్జి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదవిద్యార్థులకు పాదరక్షల పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు 5000 రూపాయల విలువచేసే పాదరక్షలను ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధానోపాధ్యాయులు ముతోజు సుధాకర్ మాట్లాడుతూ ప్రతినెల విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వస్తువులనువిద్యాసామాగ్రిని అందజేస్తున్న బిగ్ హెల్ప్ ఫౌండర్ షేక్ చాంద్ పాషాకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఆనంద్ నేతాజీ రెడ్డి, బ్రహ్మానందం, వెంకటేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి, రమణ, హకీంఖాన్, భాస్కర్, ఆదిలక్ష్మి, పరిమళ, భాగ్యలక్ష్మి, చెంచయ్య నాయుడు, చంద్రశేఖర రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ నేతలను పరామర్శించిన బూచేపల్లి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం దర్శి మండలం చలివేంద్రం గ్రామములో మాజీ సర్పంచ్ కొండలు ఇటీవల అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం పరామర్శించి వైద్య కర్చుల కోరకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం దర్శి క్రిస్టియన్ పాలెంలో పార్టీ సీనియర్ నాయకులు కొడవటి జాన్ గుండెకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నారని తెలుసుకొని పరామర్శించారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కోసం ఏ సహాయం చేయడానికైనా మా కుటుంబ సహాయం ఎప్పుడుముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవా రెడ్డి,పానెం కృష్ణారెడ్డి, దర్శి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వేపై ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్వమిత్వ సర్వేపై ఎం.పి.డి.ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి సంక్షేమ, అభివృద్ధి అంశాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.డి.ఓ.లు తమ పరిధిలోని గ్రామాలలో పర్యటించి స్వమిత్వ సర్వేలో పురోగతి వచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 69 గ్రామాలలో ఈ సర్వే జరుగుతుందని, 43 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్, 14 గ్రామాలలో గ్రౌండ్ వ్యాలిడేషన్ మరియు 12 గ్రామాలలో ఆర్.ఓ.ఆర్. ప్రాసెస్లో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలు చూడచక్కని గ్రామాలుగా మార్చడానికి వినూత్నంగా ఆలోచించి పారిశుధ్య కార్యక్రమాలు జరిగేలా చూడాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను పరిశీలించాలన్నారు. ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి చెత్తను కచ్చితంగా సేకరించాలన్నారు. గ్రామాలలో వీధుల వెంట చెత్త నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు ఎస్. డబ్ల్యు.పి.సి. షెడ్లకు తరలించాలని ఆయన చెప్పారు. ఎస్. డబ్ల్యు.పి.సి. షెడ్డుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ విషయంపై ఎం.పి.డి.ఓ.లు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణాలు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా వేయాలన్నారు. సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఎం.పి.డి.ఓ.లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జలజీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన పచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్లల నిర్మాణాలను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పూర్తయిన ఈ భవనాలను వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను డిసెంబరు 24 లోపు కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఎం.పి.డి.ఓటు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటి పట్టాలు ఇచ్చి, ఇళ్లు మంజూరై కూడా నిర్మాణాలు: ప్రారంభించని లబ్ధిదారులు పట్టాలను రద్దు చేసి వారి స్థానంలో అర్హత ఉన్న వారికి పట్టాలు ఇస్తామని కలెక్టర్: స్పష్టం చేశారు. అదే విధంగా బేస్మెంట్ వరకు నిర్మించి తరువాత నిర్మాణ పనులను చేపట్టని వారి పట్టాలు కూడా రద్దు చేస్తామన్నారు. ఇలాంటి లబ్ధిదారులను గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి నిర్మాణ పనులు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. నారాయణ రెడ్డి, పి.పి.ఓ. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పి.డి. వీరయ్య, జడ్పీ పి.రుకు, జాలిరెడ్డి, డి.ఈ.ఓ. సుబ్బారావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేసిన దాతలకు సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం మంగళవారం జరిగింది. గత నెల 21 నుంచి 23 వరకు నియోజక వర్గస్థాయి 67వ స్కూల్ గేమ్స్‌కు ఆర్థిక సహకారం అందించిన పలువురు దాతలకు పాఠశాల తరఫున సన్మానం జరిగింది. సన్మానం పొందిన వారిలో గంజి. వీరయ్య, గుల్లా రామకృష్ణారెడ్డి, డాక్టర్ మొర్రి పిచ్చయ్య,కే శ్రీనివాసరెడ్డి, రంగస్వామి రెడ్డి, ఖాజావలి, జింకా చంద్రశేఖర్, పసుపులేటి శ్రీనివాసులు తదితరులున్నారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ దాతల ఆర్థిక సహకారంతో పాటు, పాఠశాల సిబ్బంది సహకారం, పీ.డిలు శ్రీనివాస్‌రెడ్డి, శోభన్ బాబు ఇతర వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో 67వ స్కూల్ గేమ్స్ విజయవంతంగా పూర్తి చేసి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయగలిగామన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక పోలీస్ స్టేషన్ను ప్రకాశం జిల్లా ఎస్పీ మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా కురిచేడుకు వచ్చారు. డీఎస్పీ అశోకవర్ధన్ రెడ్డి సిఐ రామకోటయ్య స్థానిక ఎస్సై దేవకుమార్ పుష్ప గుచ్ఛాలను అందించారు. పోలీసు వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి స్టేషను పలు రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసులు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్విగేషన్ కేసులు పరిష్కరించాలని రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు అమలు చేయాలని టెక్నాలజీపై అవగాహన పెంచుకుంటూ వృత్తినైపుననే పెంపొందించు కోవాలని లాకప్ కంప్యూటర్ గది రైటర్లు రూమును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ నిర్వహణ ఎలా అమలవుతుందని గత సంవత్సరములు స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయని నిందితులకు శిక్షలు పడ్డవి ఎక్కువగా ఎలాంటి నేరాలు ఏ ప్రాంతాల్లో జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలు తదితర విషయాలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న మర్డర్ దొంగతనాలు క్రైమ్ సీడీ ఫైల్ పిటి కేస్ ఫైల్ పరిశీలించారు. జనరల్ డైరీ డ్యూటీ రాస్టరు ప్రాసెస్ రికార్డ్ రిజిస్టర్ పరిశీలించారు. పెండింగ్ కేసులో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు దొంగతనం కేసులలో ప్రాపర్టీ రికవరీ చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు 100 కాల్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. రికార్డులు చక్కగా నిర్వహించుట పలు కేసుల్లో ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ సిహెచ్ కోటయ్య జి యుగంధర్ లను మరియు గ్రామ సశివాలయంలో విధులు టాస్కులను చురుగ్గా నిర్వహించిన మహిళా పోలీసులు కే రజిత వై శివ వానిలను ఎస్పీ ప్రత్యేక అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. వీరి వెంట దొనకొండ ఎస్సై ఎం సైదుబాబు ఎస్బీ సీసీ నారాయణ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకొని టీడీపీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ వినూత్నరీతిలో నిరసన తెలియజేశారు. చెవిలో పూలు పెట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. మంగళవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ సామూహిక రిలే నిరాహారదీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ కక్షపురితంగా వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేయాలని, ఏ ఆధారం లేకపోయినా ఏ తప్పు చేయకపోయినా చంద్రబాబును అరెస్టు చేయడమే కాకుండా జైలులో పెట్టి సైకో ఆనందం పొందుతున్నాడని అన్నారు. లోకేష్‌ను కూడా అరెస్టు చేసేందుకు ఈ వైసీపీ నాయకులు కుట్ర పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు ప్రజాప్రతినిధులు గానీ అటు అధికారులు గానీ పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతున్నారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై జగన్ కక్షపురితంగా అరెస్టు చేయడాన్ని రసిస్తూ గత 20 రోజులుగా దీక్షలు చేస్తున్నా జగన్ వైఖరిలో మార్పు రాలేదు. అలాగే కనిగిరిలో నీటి సరఫరా నిలిచి పోయినా అధికార ప్రజాప్రతినిధి పట్టించుకున్న దాఖలా లేదు. ఇదీ వైసీపీ ప్రభుత్వ పనితీరు. ప్రశ్నిస్తే దాడులు చేయడం...అభివృద్ధి చేయకపోవడమే వైసీపీ మార్క్ రాజకీయం అన్నారు. ఈ నిరసన దీక్షలో తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులరెడ్డి, చిరంజీవి, బొగ్గరపు శ్రీను,మిన్ను, గౌడ్, షరీఫ్,ఏనుగు శ్రీను,శివరమూరెడ్డి, బ్రహ్మారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, వేమూరి రామయ్య, మోతుకూరి శ్రీను, నరసింహ, భీమయ్య, మల్లికార్జున, ఆదినారాయణ మాల కొండయ్య, కేబుల్ రెడ్డి, హనుమారెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అందరికీ ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ, గుమ్మా పద్మజా, సర్పంచి చిత్తూరి హారిక, మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, ఎంపీపీ భర్త గుమ్మ యల్లేష్‌లు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైసిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు పరుస్తూ ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరస్థానాన్ని సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జగన్నాధ రావు, ఎంపీడీవో ఎన్ విజయ, ఎంఈఓ మస్తాన్ నాయక్, వైద్యశాల సూపరెంటెండెంట్ భాస్కర్ కుమార్, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, కొర్రపోలు వైద్యాధికారి శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, ఈఓఆర్‌డి నాసర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, మండల వైసిపి నాయకులు, ఒంటేరు రమణ, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవిరెడ్డిని సన్మానించిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని సోమరాజు పల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఆధ్వర్యంలో నూతనంగా వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సామంతుల రవికుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయనని వాసంలో మంగళవారం కలిసి ముస్లిం సోదరులు శాలవా కప్పి పూల మాలలు వేసిఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో సింగరాయకొండ టౌన్ ముస్లిం నాయకులు పటేల్ సలీమ్, అభిదాలి, అబ్దుల్లా, రియాజ్, దావుద్, అమ్ముల్లా, కరీం, ఎస్దని, ఫిరోజ్ ఉన్నారు.

దివ్యాంగ జంటలకు నిశ్చితార్థ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సూర్య శ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు దివ్యాంగ జంటలకు మంగళవారం ట్రస్ట్ కార్యాలయంలో నిశ్చితార్థ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, రాజేశ్వరి దంపతులు పాల్గొని జంటలను ఆశీర్వదించారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గోపి, సంతోషమ్మ వీళ్లిద్దరూ సూర్య శ్రీ దివ్యాంగుల ట్రస్టులో ఆశ్రయం పొందుతున్న దివ్యాంగులన్నారు. వీరిద్దరికీ కంటి చూపు లేదని తెలిపారు. ఇద్దరూ ఒకరిని ఒకరు ఇష్టపడి, కలిసి జీవితం పంచుకోవాలని ఆశపడి తమ దృష్టికి తెచ్చారన్నారు. త్వరలో వీరికి పెళ్ళి చేసి దంపతులుగా చేయనున్నా మన్నారు. అలాగే ట్రస్ట్‌లో ఉండే ఇంకో అమ్మాయికి అంగవైకల్యంతో నడవలేని స్థితి, ఐనా ఆమెని ప్రేమించి, పెళ్లి చేసుకొనేందుకు ఆ యువకుడు ముందుకొచ్చాడన్నారు. తమ శారీరక లోపాలని అధిగమించి, మనసుకి నచ్చిన జోడీనీ వెతుక్కుని ఆనందకరమైన జీవితం గడపాలని ఈ జంటలకు త్వరలో వివాహం జరిపించ నున్నామని మారెళ్ళ తెలిపారు. ప్రతి ఏడాది అక్టోబర్‌లో సంస్థలో దివ్యంగులకి వివాహాలు జరిపించే ఆనవాయితీ వుందని. ఈ ఏడాది కూడా మూడు జంటలకు త్వరలో వివాహం చేయబోతున్నామని వివరించారు. ఈ నిశ్చితార్థ వేడుకలు ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ బాషా,షాహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఏఎస్పి (ఏఆర్) ఎం.ఎస్ అశోక్ బాబు కొమ్మి రమణయ్య, రాజేశ్వరి దంపతులు, మండవ సుబ్బారావు, కొల్లా మధు, డాక్టర్ మొగిలి దేవ తదితరులు పాల్గొని త్వరలో ఒక్కటవబోతున్న నూతన జంటలను ఆశీర్వదించారు.

నేటితో రిలే దీక్షలు ముగింపు

విశాలాంధ్ర-దర్శి : జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గత 20 రోజులు నుండి నియోజకవర్గం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను టీడీపీ శ్రేణులు చేస్తున్నారు. ఈ రిలే దీక్షలు బుధవారంతో ముగుస్తాయని దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ హోదాలో ఉన్నా నాయకులు, సీనియర్ నాయకులు, తెలుగు యువత, మహిళా, క్లస్టర్, బూత్,యూనిట్ కమిటీ సభ్యులు ఉన్నారు.

మత్స్యకారులకు అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని రంగాల సంపదను దోచుకున్నారని నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గిద్దలూరులో 21వ రోజు రిలే నిరాహార దీక్షలలో మంగళవారం కంభం మండలానికి చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు. నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులకు భరోసానిచ్చింది తెలుగుదేశం ప్రభుత్వ మేనని, నాడు మత్స్యకారులకు వేటకు కావలసిన సామాగ్రిని ఉచితంగానే పంపిణీ చేయడం జరిగిందని, అదే విధంగా సబ్సిడీలో రుణాలను, మోటో బైక్ లను పంపిణీ చేసి వారికి ఆర్థికంగా అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల టిడిపి అధ్యక్షులు తోట శ్రీను,ఒంగోలు పార్లమెంట్ బెస్తసాధికార సమితి అధ్యక్షులు బొందలపాటి వెంకటేశ్వర్లు, కంభం మండల బీసీ అధ్యక్షులు బొందలపాటి రమణ,ప్రధాన కార్యదర్శి ఆరెపల్లె మల్లిఖార్జున, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా చిన్నకేశవులు,బెస్త సంఘం నాయకులు వెలుగొండయ్య, మొర్రిబోయిన మోహ నరంగా, చెన్నయ్య, బాలగురువయ్య, చిన్న లింగమయ్య, అబ్బు రామయ్య, గొడుగు వెంకటేశ్వర్లు, నెమిలిగుండం, గుర్రం వెంకటరాజు, గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, కొమరోలు మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్,కుసుమాల మహానంది యాదవ్, కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, కొంగలవీడు సర్పంచ్ పందనబోయిన భూపాల్ యాదవ్, మనము నియోజకవర్గ బిసి సంఘ నాయకులు ఒబిలిబోయిన వెంకటయ్య, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, దాసరి విజయరాజు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి కురుచేడులో విస్తృత పర్యటన

విశాలాంధ్ర-కురిచేడు : దర్శి మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి మంగళవారం కురిసేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రథమంగా మండలంలోని పడమర నాయుడుపాలెం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మల బోయిన చిన్న వెంకయ్య యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించడం జరిగింది. శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఏ అవసరం వచ్చినా సహాయం చేస్తానని చెప్పడం జరిగింది. గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్‌కి అదనపు తరగతి గదులు వచ్చాయని నిర్మించడానికి స్థలము లేదు అని గ్రామస్తులు, స్కూలు సిబ్బంది తెలుపగా వెంటనే స్పందించి తన తండ్రి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి వారి జ్ఞాపకార్థం 5 లక్షల రూపాయలతో స్థలం కూనిస్తానని ఆ స్థలంలో స్కూలు కట్టమని సూచించారు. కురిచేడులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మీదిగా వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ప్రభుత్వం తరఫున కూడా సాయం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. మండలంలోని కాటమరపల్లి గ్రామంలో పార్టీ నాయకుడు రమణారెడ్డి భార్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు ఆవుల మంద ఎస్సీ కాలనీ ప్రజలు తమకు వాటర్ ప్లాంట్ కావాలని కోరగా జిల్లా పరిషత్ నుండి 5 లక్షల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ద్వివాంగుడు నాగరాజు తనకు మూడు చక్రాల బండి కావాలని అడగా వెంటనే ట్రస్ట్ నుండి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నుసుమ్ వెంకట నాగిరెడ్డి ఎంపీపీ వీరగంధం కోటయ్య మేరువ పిచ్చిరెడ్డి నుసుమ్ ప్రతాపరెడ్డి కురిచేడు సర్పంచి కేసనపల్లి కృష్ణయ్య నారు శ్రీనివాస్ రెడ్డి వెంకటరెడ్డి ఓగులమూడి లింగారెడ్డి ఇందూరి వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా మట్టిగుంట మహేశ్వరరావు

విశాలాంధ్ర-టంగుటూరు : మాంటిసోరి పబ్లిక్ స్కూల్ నందు జరిగిన వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిలింగ్ సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా మట్టిగుంట మహే శ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, ఎన్నికల పరిశీలికలుగా ఎంవి మహంకాళిశ్వరరావు (కృష్ణా జిల్లా అధ్యక్షులు) హాజరై ఎన్నికలు నిర్వహించి, ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ మట్టి గుంట మహేశ్వరరావు ఈ ఫెడరేషన్‌కి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండి ఎంతో కృషి చేశారని, తన కృషి మరువలేనిదని, అదే విధంగా నేడు అధ్యక్ష పదవి చేపట్టి, సంఘ అభివృద్ధికి తానెంతో కృషి చేస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల తమ వంతు కృషి చేస్తాడని తెలిపాడు. మహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ఉపాధ్యాయ సమస్యను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకెళ్తానని, జిల్లాలో గల అన్ని మండలాల్లో మండల శాఖలను వెంటనే నిర్మిస్తానని, అందర్నీ కలుపుకొని సంఘ అభివృద్ధికి పాటు పడతానని, నేను ఈ పదవికి రావడానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఓణీల ఫంక్షన్‌లో జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణం లోని మంగళవారం అరవ మల్లికార్జున వారి కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు హనుమంతుని పాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ పాల్గొని వారి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు, ఆర్యవైశ్య నాయకులు చలువది నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యసేవలు అందివ్వాలనే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని మార్కాపురం డిఎల్డిఓ బివిఎన్ సాయికుమార్ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరి ఆరోగ్యానికి రక్షణగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సంబంధించిన అధికారులు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి ఆంజనేయులు యర్రగొండపాలెం ఏరియా వైద్యశాల డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాసరావు, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, యర్రగొండపాలెం సర్పంచి రామావత్ అరుణాభాయ్, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని

విశాలాంధ్ర-పామూరు : జగనన్న ఆరోగ్య పథకం పేదలకు వరమని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పామూరు ఒకటవ సచివాలయం పరిధిలో ప్రజలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపును వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లతో కలిసి సర్పంచ్ అల్లూరి రాగమ్మ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి గంగసాని హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య బృందం ఇంటింటా తిరిగి రోగులను గుర్తించి క్యాంపులు ద్వారా ఉచిత మందులు పంపిణీ చేయడంతో వైద్యం ప్రజల వద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆవుల సురేష్, పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ చాంద్ భాషా (సెంట్రింగ్ బుజ్జి) పంచాయతీ కార్యదర్శి వి బ్రహ్మానందరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

నేడు పామూరులో 'స్పందన' వాయిదా

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు లో బుధవారం నిర్వహించవలసిన జగనన్నకు చెబుదాం '(స్పందన) కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా కలెక్టరేట్ లోని జిల్లా స్పందన విభాగ సూపరింటెండెంట్ శ్రీమతి నాగజ్యోతి తెలిపారు.

రైతాంగ ద్రోహి మోదీ

- లఖింపూర్ ఖీరి ఘటన రైతులకు నివాళులర్పించిన రైతు సంఘాల నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలోని రైతులని మోసం చేసిన ద్రోహి ప్రధాని మోదీ అని పలువురు రైతు సంఘాల నేతలు, కార్మిక సంఘాల నేతలు ధ్వజమెత్తారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ఖీరీ ఘటన జరిగి ఏడాది నిండిన సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఘటనలో అమరులైన రైతు నేతలకు, జర్నలిస్టుకు ఘన నివాళి అర్పించడమే కాకుండా బ్లాక్ డేగా పాటించారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చుంచు శేషయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముందుగా లఖింపూర్ ఖీరి ఘటనలో మృతి చెందిన నలుగురు రైతులకు, జర్నలిస్టుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ మాట్లాడుతూ లఖింపూర్ ఖిరి ఘటన జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ నిందితులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాపాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన రైతాంగ జీవితాలను తలకిందులు చేసే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ర్యాలీ జరుపుతున్న రైతులపై కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీష్ మిశ్రా కారుతో గుద్దించి రైతుల ప్రాణాలు తీశారని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేదు అన్నారు. అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులలో నవంబర్ 26, 27, 28వ తేదీలలో గవర్నర్ కార్యాలయంలో వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాలలో రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చుంచు శేషయ్య మాట్లాడుతూ దేశంలోని సంపదను బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టటమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ ఏటా లక్షల కోట్ల రూపాయలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ ఆదాయానికి గండి కొడు తుందన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని రైతాంగానే కాకుండా కార్మికులు కూడా మోసం చేసిందన్నారు. సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జామాయిల్ సుబాబుల్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి, సిఐటియు నాయకులు కొండారెడ్డి, ఏఐకేఎస్ నాయకులు కే నాంచార్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, సిఐటియు నాయకులు గంటేన పల్లి శ్రీనివాసులు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య, మద్దిపాడు ఏఎంసి మాజీ చైర్మన్ మండల రంగారావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆర్ మోహన్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్ డి సర్దార్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమం చివర్లో ముగింపు సందేశాన్ని ఏఐకేకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు ఇచ్చి వందన సమర్పణ చేశారు.

ఎన్ఐఏ పోలీసులు చేస్తున్న అక్రమ సోదాలను ఖండించండి

విరసం రాష్ట్ర నాయకులు జి.కళ్యాణ్ రావు

విశాలాంధ్ర - ఒంగోలు : నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ పోలీసులు రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మహిళ సంఘాల నాయకుల ఇళ్లపై దాడులు చేసి కుటుంబ సభ్యులను, సెల్ఫోన్లను, లాప్టాప్‌లను స్వాధీనం చేసుకొని అక్రమంగా సోదాలు చేయడాన్ని విరసం రాష్ట్ర నాయకులు కళ్యాణ రావు ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కళ్యాణ రావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా దళిత పీడిత కులాలపై, ప్రజా సమస్యలపై, ప్రజాస్వామ్యక హక్కులపై, మహిళ సమస్యలపై చట్టబద్ధంగా పనిచేస్తున్న కుల నిర్మూలన పోరాట సమితి, పౌర హక్కుల సంఘం, చైతన్య మహిళా సంఘాలు మావోయిస్టులతో సంబంధాలతో అంటగట్టడమే కాకుండా ప్రజాసంఘాల నాయ కులను వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయటం సిగ్గుచేటు అన్నారు. పీడిత ప్రజలను దూరం చేసి కొట్లాలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టవ్యతిరేక చర్యలను ప్రజాస్వామ్యకవాదులు ఖండించా లన్నారు. ఈ దాడులను శోదాలను రాష్ట్రంలోని ప్రజాస్వామ్యక వాదులంతా ఖండించాలని కోరారు. చీమకుర్తిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఓర్సు శ్రీనివాసరావు ఎల్లపై జరిగిన ఎమ్మెల్యే సోదాలను ప్రజా సంఘాలు ఖండించాయి. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్ రావు, టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఎస్ టి ఓ పి జిల్లా నాయకులు సత్తార్, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఒడిసి శ్రీనివాసరావు స్పందన వేదిక గుమ్మల్ల నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజల యోగక్షేమాలు వారి ఆరోగ్యం బాగుండాలని జగనన్న సురక్ష ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని మొగులూరు హైస్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్ర మధుసూదన్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారని అన్నారు. వెలిగండ్ల మండలం నందు ఉన్న 12 సచివాలయాల్లో 12 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలు ఈ ఉచిత సేవలను సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురలీకృష్ణ, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, దాదా సోమయ్య, సేవాదళ్ అధ్యక్షులు నల్లబోతుల చెన్నకేశవ, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, యువత అధ్యక్షులు తాతపూడి నాని, గిద్ద బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది వాలంటరీలు గృహ సారథులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : అందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు పరుస్తూ ప్రజల గుండెల్లో జగన్మోహన్‌రెడ్డి చిరస్థానాన్ని సంపాదించారని అన్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాలలో వైద్యాధికారులు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడమే కాక, అవసరం అయితే ఆరోగ్యశ్రీ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు కరీముల్లా, గ్రామ సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో కే యుగకీర్తి, ఎంఈఓ జి సుబ్బయ్య, సొసైటీ అధ్యక్షులు యాడిక యల్ల మందారెడ్డి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, తాళ్లూరు, తూర్పు గంగవరం వైద్యాధికారులు డాక్టర్ ఎస్కే ఖాదర్ మస్తాన్ బి, డాక్టర్ బి రత్నం, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్. పార్వతి,అనేస్తేషియా డాక్టర్ లీనా, డాక్టర్ రాజేష్, డాక్టర్ మౌనిక, దేవదానం, మండల వై. సి. పి. నాయకులు, గ్రామ వై.సి. పి. నాయకులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తర్లుపాడు : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తర్లుపాడు శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో బొడిచెర్ల గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కళాజాత ప్రదర్శన ద్వారా మ్యాజిక్ షో నిర్వహిస్తూ బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల డిపాజిట్ పథకాలు మరియు రుణ సౌకర్యాలు గురించి వివరించడం జరిగింది. ఇతర బ్యాంకుల కంటే డిపాజిట్లపై అధిక వడ్డీని ఇస్తున్నట్లు ప్రగతి సిరి పథకంలో కింద అధికంగా 8శాతం వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు చేయడం ద్వారా తర్లుపాడు శాఖ అభివృద్ధికి తద్వారా ఖాతాదారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని మేనేజర్ టీవీ రామ కృష్ణారావు, అసిస్టెంట్ మేనేజర్ హెప్సిబా, క్యాషియర్ అనూష, బ్యాంక్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తర సిబ్బంది తెలియ చేశారు. తమ బ్యాంకులో బంగారు రుణాలు అతి తక్కువ వడ్డీకే త్వరగా మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామకు 4,100 రూపాయలు రుణ సౌకర్యం అందజేస్తున్నట్లు తెలియజేశారు. రైతులకు రైతు కూలీలకు పాడి పశువుల గొర్రెల మేకల పెంపకానికి, పంటల ఉత్పత్తికి, గృహ నిర్మాణానికి, ట్రాక్టర్లు మరియు ఇతర వాహనముల కొనుగోలుకు వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకు అతి తక్కువ వడ్డీతో రుణాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు.

డాక్టర్ పెరుగు మురళి కృష్ణకి సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : వైఎస్ఆర్సిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పెరుగు మురలీకృష్ణ నియమితులై నందుకు మంగళవారం కనిగిరి డీలర్ల అసోసియేషన్ సభ్యులు అక్కిదాసరి విద్యాధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించి, పేరు ప్రతిష్టలు సంపాదించాలని వారు కోరారు. శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చిఅభినందనలు తెలిపారు. డాక్టర్ పెరుగు మురలీకృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్‌కు ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి వైద్య విభాగ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ కాజా, పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సీఎం జగనన్న లక్ష్యమని ఏపీ ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు అన్నారు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మెడికల్ క్యాంపులో పాల్గొన్న అశోక్ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని గ్రామస్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సురక్ష క్యాంపులో అందుబాటులో ఉంటాయన్నారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు ఆరోగ్య వర ప్రాధాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాదల రత్న భారతి, వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్ సర్పంచ్ బత్తుల రవీనా పాల్గొన్నారు.

రాగిజావను పరిశీలించిన ఉప సర్పంచ్ యాదాల

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వి.బ్రహ్మానందరెడ్డి తో కలసి వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ మంగళవారం సందర్శించారు. పౌష్టిక ఆహారంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు అందించే రాగిజావను పరిశీలించి, తాగి రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ అధిక ప్రాధాన్యత ఇవ్వడం విద్యార్థినీ విద్యార్థులు చేసుకున్న అదృష్టం అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు, ఉచిత పుస్తకాలు, దుస్తులు, షూ, బెల్టు, బ్యాగు ఉచితంగా ఇవ్వడం, తల్లులకు అమ్మ ఒడి లాంటి పథకాలు పేద ప్రజలకు వరం అన్నారు. పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జి రత్నకుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ ఓగోరి తులసి ఏడుకొండలు పాల్గొన్నారు.

భేషరతుగా బాబును విడుదల చేయాలి

- టీడీపీ దీక్షలో కందుల డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం రాజకీయ కక్ష్యతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబును అరెస్ట్ చేసి జైల్లో వేశారని కావున ఇప్పటికైనా చంద్రబాబును భేషరతుగా విడుదల చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబుకు మేముసైతం జరుగుతున్న దీక్షలలో భాగంగా మంగళవారం దీక్షను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం జగన్‌కు పట్టుకుందని అందువల్లనే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులను చివరకు చంద్రబాబును కూడా అరెస్ట్ చేశారని విమర్శించారు. 14 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన చంద్ర బాబు ఏరోజు కూడా ఒక్క తప్పు కూడా చేయలేదని ఆయన అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన చంద్రబాబును నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్మోహన్‌రెడ్డి అక్రమ పద్ధతుల్లో అరెస్ట్‌కు ఒడిగట్టారని అన్నారు. చంద్రబాబు విడుదల కోరుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున శాంతియుతంగా అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చేస్తున్నారని కందుల నారాయణరెడ్డి అన్నారు.

7లోపు దరఖాస్తులు అందజేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలోని కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయుటకు సంబంధిత పూర్తి వివరాలతో అక్టోబర్ 7 లోపు దరఖాస్తులను తమ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.గ్రేస్ లినోర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కళాకారులకు కొత్తగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ వారు కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి కళాకారుల వివరాలను మరియు జాబితాలను నిర్దేశిత ప్రొఫార్మాలో రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ కార్యాలయానికి సమర్పించడానికి జాబితాలను పంపవలసిందిగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, విజయవాడ వారు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. కావున జిల్లాలోని అర్హత కలిగి ఉండి గుర్తింపు కార్డులు లేని కళాకారులందరూ అక్టోబర్ 7వ తేదీ లోపు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సమాచార, పౌర సంబంధాల శాఖ, కలెక్టరేట్, ఒంగోలు చిరునామా నందు కార్యాలయపు పని వేళలలో అందజేయ వలసిందిగా ఆ ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన కళాకారు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. కళాకారులు తమ పేరు. స్త్రీ/పురుష వివరాలు, బ్లడ్ గ్రూప్, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ-వయస్సు, చిరునామా, కళా రూపం పేరు, ఆ కళా ప్రదర్శనలో ఉన్నవ అనుభవం, కళాకారుని మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు, 3 పాస్ పోర్టు సైజు ఫోటోలు, ఈ-మెయిల్ అడ్రస్ వివరాలతో ప్రొఫార్మాను నింపి తమ కార్యాలయంలో అందజేయాలని చెప్పారు.

రేపటి నుంచి సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల్లో శనగ పంట వేసే రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు ఈనెల 5 వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి వై విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలం లోని రైతులకు 2023-24 సంవత్సరం రబీ సీజన్‌కి సంబందించి సబ్సిడీ పై అందించు శనగ విత్తనాలు పంపిణి రిజిస్ట్రేషన్ జరుగు తుందన్నారు.

ఫెర్టిగేషన్‌తో మొక్కలకు ఏకకాలంలో అన్ని రకాల పోషకాలు

- రైతులకు ఏవో సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : ఫెర్టిగేషన్ పరికరం ద్వారా మొక్కలకు ఏకకాలంలో అన్ని రకాల పోషకాలు అందించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన మండల కేంద్రమైన తాళ్లూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఫెర్టిగేషన్ పరికరం పనిచేసే విధానాన్ని రైతులకు అవగాహన కలిగిస్తూ ఏకకాలంలో మొక్కలకు నీరు మరియు పోషకాలు అందించి రైతులకు కూలీల ఖర్చులు తగ్గించే విధంగా ఈ పరికరం పనిచేస్తుందని ఆయన తెలిపారు. సూక్ష్మ పోషకాలు మొక్కలకు కొరత ఏర్పడినప్పుడు ఎదుగుదల ఉండదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్ ,వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెంపొందించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెంపొందించుకోవాలని ఎంపీడీవో ఎస్విఎల్ హనుమంతరావు అన్నారు. మండలంలోని ఈదర గ్రామంలో ఆ గ్రామ సర్పంచి వంగల పద్మావతి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉపాధి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు హాజరైనారు. ఎంపీడీవో మాట్లాడుతూ పొలాలలో ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినట్లయితే ప్రతి నీటి బొట్టు ఆ గుంటలలోకివెళ్లి భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. చెరువుల్లో పూడిక తీత వలన నీరు నిల్వ ఉండి భూగర్భ జలం పెరుగుతుందన్నారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, పాఠశాలల వద్ద, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి పెంచాలన్నారు. రైతులు పండ్ల తోటల పెంపకం వైపు దృష్టి సారించి అభివృద్ధి చెందాలన్నారు. ఉపాధి ఈజీ ఎం ప్రసాద్, ఇరుగుల కొండారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం లక్ష్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈదర గ్రామంలో మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, జడ్పిటిసి తాతపూడి మోజస్ రత్నం రాజు హాజరైనారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ శిబిరానికి ఒంగోలు రిమ్స్ వైద్యులు ఎండి ఫిరోజ్ అన్వర్, డి ప్రియాంక, మారెళ్ళ, ముండ్లమూరు ,వైద్యాధికారులు సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎం జాస్మిన్లు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి 450 మంది హాజరైనారు. అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి నయీమ్ అహ్మద్, ఎంపీడీవో ఎస్ వి ఎల్ హనుమంతరావు, హెల్త్ ఎడ్యుకేటర్ కేపీ రాజు, సూపర్వైజర్ నాగేశ్వరరావు, సిహెచ్‌ఓడి వెంకటరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కేయంయం సుభాని పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం ముఖ్యమంత్రి ఉద్దేశం

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల రెవెన్యూ తాసిల్దార్ అబ్దుల్ మహీబ్ పేర్కొన్నారు. మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కేతకుడికి పంచాయతీలో సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారంఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్ అబ్దుల్ మహీబ్, ఎంపీడీవో ఎస్ నరసింహులు, ఈఓఆర్డి అమరేశ్వరరావు, ఏపిఎం డి పిచ్చయ్య లు సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందురు సత్య నారాయణ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ పిన్నిక గోపికృష్ణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చెవుల రమేష్, వీఆర్వో రంగయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.